
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 236 | ఆదివారం 15 జూన్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-

## నెలాఖరులోగా స్థానిక సంస్థల

# ఎన్నికల షెడ్యూల్

### ముందు పరిషత్, ఆ తర్వాత పంచాయతీ..

### 15 రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్..



- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు.. ఆ తర్వాత సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు
- స్థానిక ఎన్నికలకు 15 రోజుల గడువు మాత్రమే ఉంది
- కాంగ్రెస్ శ్రేణులు సిద్ధం కావాలని పొంగులేటి సూచన గ్రామాల్లో చిన్న చిన్న లోటుపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకుని ముందుకెళ్లాలి
- గెలిచే అవకాశాలు ఉన్న అభ్యర్థులనే ఎంపిక చేస్తాం

3



# నేడు కేబినెట్ సమావేశం

### ఎన్నికల షెడ్యూల్‌పై చర్చ!

### ఎన్నికలపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది చర్చ

అంకుశం ప్రత్యేక ప్రతినిధి హైదరాబాద్:

తెలంగాణ కేబినెట్ సోమవారం(రేపు) మధ్యాహ్నం రెండు గంటలకు సమావేశం కానుంది. కేబినెట్ సమావేశంలో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నిర్ణయం తీసుకోనున్నారు. దీంతో, ఎన్నికలపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనే చర్చ మొదలైంది. మరోవైపు.. ఈ నెలాఖరులోగా స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదలవుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సోమవారం నిర్వహించే క్యాబినెట్ సమావేశంలో చర్చించిన అనంతరం ఎన్నికల తేదీపై స్పష్టత ఇస్తామని చెప్పారు. తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు.. ఆ తర్వాత సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. స్థానిక ఎన్నికలకు 15 రోజుల గడువు మాత్రమే గడువుందని.. కాంగ్రెస్ శ్రేణులు సిద్ధం కావాలని చెప్పారు.

## ఆక్వా ఎగుమతులు, మ్యాంగో పల్ప్‌పై

# జీఎస్టీ తగ్గించండి

- పీయూష్ గోయల్‌ను కోరిన చంద్రబాబు
- రాష్ట్రంలోని వివిధ అంశాలపై సీఎం, కేంద్రమంత్రి మధ్య చర్చ జరిగినట్టు సమాచారం.
- పొగాకు ధరలు తగ్గినందున రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తున్నట్టు వెల్లడి
- బాపట్ల, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో ఏడు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు
- పొగాకు కొనుగోళ్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ.300 కోట్లు ఖర్చు చేస్తోందని
- టొబాకో బోర్డు రూ.150 కోట్లు భరించేలా చూడాలన్నారు.



అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుతో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌ని సీఎం చంద్రబాబు భోజనానికి ఆహ్వానించారు. దీంతో వారిద్దరూ ఉండవల్లిలోని సీఎం నివాసానికి చేరుకున్నారు. అనంతరం లంచ్ మీటింగ్‌లో ఏపీకి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. హెచ్చీ బర్లీ పొగాకు కొనుగోళ్లు, పామాయిల్‌పై దిగుమతి సుంకం తగ్గింపు, ఆక్వా ఎగుమతులు, మ్యాంగో పల్ప్ పై జీఎస్టీ తగ్గింపుపై చర్చించారు. టొబాకో బోర్డు ద్వారా ఏపీలో పొగాకు కొనుగోళ్ల నిమిత్తం రూ.150 కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విన్నవించారు. పొగాకు ధరలు తగ్గిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వమే రూ.300 కోట్లతో 20 మిలియన్ కేజీలు కొనుగోలు చేస్తున్నట్లు కేంద్ర మంత్రికి సీఎం చంద్రబాబు వివరించారు. బాపట్ల, గుంటూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో ఏడు చోట్ల పొగాకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని సీఎం చంద్రబాబు వివరించారు. పొగాకు కొనుగోళ్ల - మిగతా3లో

## ధ్వజావరోహణంతో ముగిసిన

# శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

అంకుశం న్యూస్ తిరుపతి జూన్ 15



అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో తొమ్మిది రోజుల పాటు జరిగిన వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం రాత్రి ధ్వజావరోహణంతో ముగిశాయి. రాత్రి 7.00 – 07.30 గంటలకు ధ్వజావరోహణ ఘట్టం నిర్వహించారు. గరుడ పటాన్ని అవనతం చేసి ధ్వజారోహణం నాడు ఆహ్వానిం చిన సకల దేవతలను సాగనంపారు. దీంతో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ముగిశాయి. బ్రహ్మోత్స వాలలో పాలు పంచుకునే వారు సమస్త పాపవిముక్తులై, ధనధాన్య సమృద్ధితో తులతూగుతారని ఐతిహ్యం.

**వైభవంగా చక్రస్నానం**



అంతకు ముందు ఉదయం 08.00– 9.00 గం.ల మధ్య పల్లకీ ఉత్సవం చేపట్టారు. తదుపరి 9.15 – 10.30 గం.ల వరకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. అనంతరం ఉదయం 10.30 – 10.45 గం.ల వరకు తీర్థవారి చక్రస్నానం నిర్వహించారు. సాయంత్రం 4.00– 5.00 గం.ల మధ్య శ్రీవారి మాడవీధి ఉత్సవం జరిగింది.

వాహన సేవలో టిటిడి డిప్యూటీ ఈవో శ్రీ హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీమతి శ్రీవాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, అర్చకులు, శ్రీవారి సేవకులు,భక్తులు పాల్గొన్నారు




# తల్లికి వందనం సూపర్ సక్సెస్

- జగన్ కడుపుమంట మూడింతలు పెరిగింది: లోకేశ్
- మరోసారి తన విష పత్రికలో ఫేక్ ప్రచారానికి తెరలేపారు.
- ఆరుగురు కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్న తల్లులు, అనాథ శరణాలయాల్లో ఉంటున్న పిల్లలకు ఇంకా డబ్బులు జమ చేయలేదు
- గ్రామ సచివాలయం, వార్డు సచివాలయం సిబ్బంది ఫీల్డ్ వెరిఫికేషన్ చేసిన తరువాత మాత్రమే వారికి నిధులు విడుదల అవుతాయి

## సూపర్ సిక్స్ కాదు.. ఫస్ట్ బాల్‌కే కూటమి ఔట్

- వైఎస్సార్‌సీపీ నాయకులు, మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్
- మూడు ఉచిత సిలిండర్లు ఇస్తామని చెప్పి ఒక్కటే ఇచ్చి చేతులు దులుపుకున్నారు
- ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎప్పుడు అమలు చేస్తారు

# సూపర్ సిక్స్ కాదు..
# ఫస్ట్ బాల్‌కే కూటమి ఔట్

**హైదరాబాద్:** తల్లికి వందనం పేరుతో కూటమి సర్కార్ మహా మోసం చేస్తోందని ఆరోపించారు మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్. మీకు 15వేలు, మీకు 18వేలు ఇస్తామని ఎన్నికల ముందు బీరాలు పలికి ఇప్పుడు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. మూడు ఉచిత సిలిండర్లు ఇస్తామని చెప్పి ఒక్కటే ఇచ్చి చేతులు దులుపుకున్నారు అంటూ ఎద్దేవా చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎప్పుడు అమలు చేస్తారని చంద్రబాబు ప్రభుత్వాన్ని ప్రజలు అడుగుతున్నారు. కుటుంబంలో ఎంత మంది పిల్లలున్నా తల్లికి వందనం ఇస్తామన్నారు, ఏమైంది?. తల్లికి వందనం పేరుతో కూటమి సర్కార్ మహా మోసం చేస్తోంది. రూ.3000 నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు, ఇచ్చారా?. మీకు 15వేలు, మీకు 18వేలు ఇస్తామని ఎన్నికల ముందు బీరాలు పలికారు. మూడు ఉచిత సిలిండర్లు ఇస్తామని చెప్పి ఒక్కటే ఇచ్చి చేతులు దులుపుకున్నారు. ఆడబిడ్డ నిధి కింద రూ.1500 ఇస్తామన్నారు.. ఏమైంది?. మహిళలకు ఉచిత బస్సు ఇంకా ఎప్పుడు ఇస్తారు?. అన్నదాత సుఖీభవ కింద ఇస్తామన్న రూ.20వేలు ఎక్కడ?. రాష్ట్రంలో దాదాపు 88 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం ఇవ్వాలి. సవాలక్ష ఆంక్షలతో పిల్లల సంఖ్య 66 లక్షలకు తగ్గించే కుట్ర చేస్తున్నారు. రాష్ట్ర ఖనిజ సంపదను రూ.9 వేల కోట్లకు తాకట్టు పెట్టారు. స్కిల్ డెవలప్‌మెంట్‌లో జరిగే కార్యక్రమాలు జరగడం లేదని ప్రజలు అంటున్నారు. సూపర్ సిక్స్ ఏమో కానీ.. ఫస్ట్ బాల్‌కే కూటమి ఔట్ అని సెటైర్లు వేశారు.

**ప్రశ్నలు చంద్రబాబుకు నచ్చవు..**

ఎవరైనా ప్రశ్నిస్తే చంద్రబాబుకు ఇష్టం ఉండదు. అది ప్రజలు అయినా ప్రతిపక్షం అయినా సరే. ఆర్థికశాఖ మీరే రివ్యూ చేస్తే మరి ఆర్థికశాఖ మంత్రి ఏం చేస్తున్నారు. ఏపీఎండీసీని శాశ్వతంగా తాకట్టు పెట్టారు. ఎన్నికల ముందు ఇంటి ఇంటికి వెళ్లి అబద్దాలు చెప్పారు. అధికారం లోకి వస్తే ఒకటికి నాలుగురెట్లు హామీలు ఇస్తామన్నారు. ఇప్పుడిపుడే ప్రజలకు మొత్తం అర్థం అవుతుంది. మీరు చెప్పింది చేయక పోతేనే ప్రజల్లో ఆగ్రహం వ్యక్తం అవుతుంది.



**ఇప్పుడు శ్రీలంక కావడం లేదా?**

మా హయాంలో ఒక పథకం ఒకరోజు ఆలస్యం అయితే మీడియా హడావుడి చేసింది. మరి ఇప్పుడు ఏమైంది ఒక్కరూ ప్రశ్నించరు. ఇప్పుడు మీరు మాకంటే ఎక్కువ అప్పులు చేస్తుంటే శ్రీలంక అవడం లేదా?. సంక్షేమ పథకాల్లో పీపీపీ కాన్సెప్ట్ ఏంటో అర్థం కావట్లేదు. పథకాల పేర్లు అయితే బాగుంటాయి. కానీ ఒక్కటి నెరవేరదు. టీడీపీకి పునాది సినిమా ఫీల్డ్ అందుకే పథకాల పేర్లు బాగుంటాయి. యువగలం పేరుతో యువకులను మోసం చేశారు. 20 లక్షల మంది యువకులను మోసం చేశారు. పోయిన బడ్జెట్‌లో సంక్షేమ పథకాలకు బడ్జెట్ కేటాయించినట్లు ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. మరి ప్రజలకు ఇచ్చారా?. ఆస్తి పోయినా ఆరోగ్యం పోయిన సంపాదించుకోవచ్చు. చంద్రబాబు ప్రతీసారి మోసాలతో క్రెడిబిలిటీ పోగొట్టుకున్నారు. బడ్జెట్ బుక్కులో ఎంత అప్పు ఉందనే సమాచారం కూడా పెట్టలేదు.

**ప్రశ్నిస్తాన్న వ్యక్తి ఎక్కడ?**

మేము ఎం చేస్తామో అది చెప్తాం. మీరేమో ఇవ్వబోతున్నాం.. రాబోతుంది అని చెబుతారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారు. సంక్షేమ క్యాలెండర్ ఇచ్చి మరీ మేము.. ప్రతి నెల ఒక పథకం అమలు చేశాం. చంద్రబాబు అధికారంలోకి వచ్చినపుడే ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయి అని చెప్పారు. మాకంటే ఎక్కువ ఇబ్బందులు ఉన్నాయా?. కరోనా కూడా ఏమి లేదు కదా. మీ బడ్జెట్‌కు మా బడ్జెట్‌కు తేడా 10వేల కోట్లే. కానీ మీ డబ్బంతా ఎటు పోయింది?. ఒక్క సంక్షేమం అమలు చేయలేదు. ప్రశ్నిస్తా అన్న వ్యక్తి ఎటు పోయాడు. బయట వ్యాపారం జరగడం లేదు. సాయంత్రం 7 గంటలకే షాపులు అన్ని బంద్ అవుతున్నాయి. రాత్రి అయినా కూడా వెలుగులతో నడిచేది వైన్ షాప్ మాత్రమే. ఏపీ లో ప్రజలు మళ్లి అప్పుల్లో మునుగుతున్నారు. మళ్లీ కాల్ మనీ వ్యవహారం జరుగుతుంది. వ్యాపారాలు లేక ప్రైవేటు ఫైనాన్స్ సంస్థల వద్ద అధిక వడ్డీలకు అప్పులు చేస్తున్నారు. సంపద సృష్టిలో వైఎస్సార్‌సీపీ హయంలో చివరి ఏడాది పది శాతం సంపద పెంచాం. మీరు మూడు శాతం పెంచారు. మరి ఎవరిది సంపద సృష్టి. అప్పు మాత్రం 30 శాతం పెంచారు. జీఎస్టీ వసూళ్ళలో కూడా 24 శాతం తగ్గింది. కానీ, చరిత్రలో అత్యధిక జీఎస్టీ వసూలు అని అబద్దాలు చెప్తున్నారు.

**ఉద్యోగులకు మోసం..**

ఉద్యోగులను చంద్రబాబు ప్రభుత్వం అడ్డంగా మోసం చేసింది. ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్‌ను వాడుకుంది. రాష్ట్ర విభజన జరిగినపుడు పబ్లిక్ అకౌంట్ లయబిలిటీస్‌లో 2014 ఏడాదికి 32,990 కోట్లు ఉండగా అందులో ఆంధ్ర భాగం 19,130 కోట్లు దక్కింది. దాన్ని కాస్త చంద్రబాబు ప్రభుత్వం దిగిపోయేసరికి అది 76,516 కోట్లకి పెంచారు. మా ప్రభుత్వం దిగిపోయేసరికి దాన్ని 76,038 కోట్లకు తగ్గించాం. 478 కోట్లు మేము తిరిగి ఉద్యోగులకు కట్టేశాం. ఇది ఉద్యోగులు బాగా గమనించాలి. దాదాపు 57వేల కోట్లు ఉద్యోగుల డబ్బులు వాడుకుంది బాబు ప్రభుత్వం.

**సుప్రీంకోర్టు తీర్పు చెంపపెట్టు..**

ఎంతోమంది ప్రముఖ జర్నలిస్టులు వారి అభిప్రాయం తెలియజేస్తారు. కానీ, కొమ్మినేని మీద అంత ద్వేషం ఎందుకు?. ఆయన వయసు చూసైనా బాధ అనిపించలేదా?. మీ కోపాన్ని జర్నలిస్టుల మీద చూపిస్తారా?. జర్నలిస్టుకు ఉండాల్సిన హక్కులు కాపాడాలని సుప్రీంకోర్టు చెప్పింది. ప్రజా పరిపాలన చేయండి.. అంతేకానీ.. కోపం, ద్వేషంతో కూటమి పాలన నడుస్తోంది. మీటింగ్స్ పెట్టి మరి వైఎస్సార్‌సీపీ ఓటు వేస్తే పథకాలు ఇవ్వద్దని చెప్పడం అన్యాయం. మీరు ఒక్క పార్టీకి మాత్రమే ముఖ్యమంత్రి కాదు' అని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# నెలాఖరులోగా స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్

స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.. ఈ నెలాఖరులోగా స్థానికఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతుందని పేర్కొన్నారు. సోమవారం కేబినెట్‌లో చర్చించాక ఎన్నికల తేదీపై స్పష్టత వస్తుందని మంత్రి పొంగులేటి వివరించారు. తొలుత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరుగుతాయన్నారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల అనంతరం.. సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయని మంత్రి పొంగులేటి తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలకు 15 రోజుల గడువు మాత్రమే ఉందని.. కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలని సూచించారు. గెలిచే అవకాశాలున్న అభ్యర్థులనే ఎంపిక చేస్తామని స్పష్టంచేశారు. కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ, కూసుమంచి మండలం, తిరుమలాయపాలెం మండలం, నేలకొండపల్లి మండలానికి చెందిన ముఖ్య నాయకులతో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమావేశం నిర్వహించారు. ఒక్కో మండలం వారీగా సమావేశం నిర్వహించిన మంత్రి%ర్ణ% ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలపై మాట్లాడారు. ఈ నెలాఖరులోగా స్థానిక సంస్థలకు ఎన్నికల షెడ్యూల్ వస్తుందని పేర్కొన్నారు. నాయకులు ఎవరైనా ప్రజా సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. చిన్న చిన్న లోటుపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకుని ఎన్నికలకు సిద్ధం అవ్వాలని పిలుపునిచ్చారు. రిజర్వేషన్ల ఆధారంగా ఎన్నికల్లో గెలిచే అవకాశాలు ఎక్కువ ఉన్న అభ్యర్థులను మాత్రమే ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.

ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించామని పొంగులేటి పేర్కొన్నారు. రాబోవు వారం రోజుల్లోనే అర్హులైన రైతు సోదరులందరికీ కుంట మొదలుకోని ఎన్ని ఎకరాలుంటే అన్ని ఎకరాల వరకు రైతు భరోసా, సన్నాలకు రైతు బోనస్ వారి వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరుగుతుందన్నారు. సంక్షేమ పథకాల ఆవశ్యకతను ఆయా గ్రామాల్లో ఉన్న ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత స్థానిక నాయకులదేనని పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించుకోవడమే కాదు%ర్ణ% వాటి నిర్మాణం పూర్తి చేయించే బాధ్యత కూడా నాయకులే చూసుకోవాలన్నారు.

రాబోయే వారం రోజుల్లోనే అర్హులైన రైతు సోదరులందరికీ కుంట నుంచి ఎన్ని ఎకరాలుంటే అన్ని ఎకరాల వరకు రైతు భరోసా ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. సన్నాలకు రైతు బోనస్ వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని అన్నారు. సంక్షేమ పథకాల ఆవశ్యకతను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత స్థానిక నాయకులదేనని చెప్పారు. మీ గ్రామాల్లో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించుకోవడమే కాదని.. వాటి నిర్మాణం పూర్తి చేయించే బాధ్యత కూడా నాయకులే తీసుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కోరారు.

**రైతులకు ఏరువాక శుభాకాంక్షలు..**

'అమితంగా ప్రేమించే పాలేరు నియోజకవర్గ రైతన్నలు ఏర్పాటు చేసుకున్న ఏరువాక కార్యక్రమంలో పాలుపంచుకున్నాను. ఆరుగాలం కష్టపడి దేశ ప్రజలకు ఆహార భద్రత కల్పించే రైతులకు ఏరువాక శుభాకాంక్షలు. ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్న తర్వాత రాష్ట్రంలో అన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. రైతును రాజు చేయాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయిన ఈనాడు మా ప్రభుత్వం రైతులకు ప్రోత్సాహం ఇస్తోంది. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం పని చేస్తోంది. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు ఇబ్బంది లేకుండా అందిస్తున్నాం. గత కేసీఆర్ ప్రభుత్వం వారి స్వార్థం కోసం మొదలుపెట్టిన సీతారామ ప్రాజెక్ట్‌ను వదిలేస్తే, వాటిని పూర్తి చేస్తూ సాగునీరు ఇబ్బందులు లేకుండా ఒక్క ఎకరానికి ఇబ్బంది లేకుండా నీటిని అందిస్తున్నాం. ఆ భగవంతుడి దయతో ఈ సంవత్సరం పదిహేను రోజుల ముందే నైరుతి రుతుపవనాలు పలకరించాయి. వ్యవసాయ సీజన్ కూడా మొదలైంది' అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

**రేపటి నుంచి రైతు భరోసా..**

'ఆనాటి ప్రభుత్వం ఎకరానికి రూ.10 వేలు రైతు బంధు ఇస్తే జూన్ 16 నుంచి వ్యవసాయానికి యోగ్యమైన ప్రతి ఎకరానికి పెట్టుబడి కోసం రూ. 12 వేలు మా ప్రభుత్వంలో ఇస్తాం. రాష్ట్ర ప్రజల తరపున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు. ఆనాటి ప్రభుత్వం రూ.17 వేల కోట్లు రుణమాఫీ చేస్తే, ఇందిరమ్మ ప్రభుత్వం రూ. 21 వేల కోట్లు రుణమాఫీ చేసింది. రైతు భరోసా ఇప్పటికే రెండు సార్లు ఇచ్చాం. రేపటి నుంచి మూడోసారి ఇస్తాం. వరి వేస్తే ఉరే అని గత కేసీఆర్ ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెట్టింది. పేదల, రైతు పక్షపాత ప్రభుత్వంగా ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కట్టిన కాళేశ్వరం కూలిపోయింది. అయినా దేశంలో ధాన్యం పండించిన రాష్ట్రాల్లో తెలంగాణ మొదటి స్థానంలో ఉంది. ఉచిత కరెంట్, రైతు భరోసా ,నాణ్యమైన విత్తనాలు అందిస్తున్నాం. ప్రతి నీటిబొట్టును ఒడిసి పట్టుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేస్తోంది. రాష్ట్రంలో రైతులు అందరూ సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుడు ఆశీర్వదించాలి' అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కోరుకున్నారు.

# బీజేపీలోకి స్వప్న?

**కొద్ది రోజులుగా కాంగ్రెస్‌కు దూరందూరం**
**పార్టీలో ప్రాధాన్యత లేదని సన్నిహితుల వద్ద ఆవేదన**
**కాషాయ కండువా కప్పుకొనేందుకు ఏర్పాట్లు**

**తాండూరు:** మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్నపరిమళ్ కాంగ్రెస్‌ను వీడి కాషాయదళంలో చేరనున్నారా..? అంటే అవుననే సమాధానాలే వినిపిస్తున్నాయి. అధికార పార్టీలో తనకు సరైన గౌరవం దక్కడం లేదని అసంతృప్తిగా ఉన్న ఆమె ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఇది తాండూరులో హాట్‌టాపిక్‌గా మారింది. పలువురు మాజీ కౌన్సిలర్లు సైతం స్వప్న బాటలో నడవనున్నట్లు సమాచారం.

**మహేందర్‌రెడ్డి వర్గం నుంచి..**

2020లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున పట్నం మహేందర్‌రెడ్డి వర్గం నుంచి చైర్‌పర్సన్ అభ్యర్థిగా స్వప్న రేసులోకి వచ్చారు. మరో వైపు ఇదే పార్టీ నుంచి రోహిత్‌రెడ్డి వర్గం తరఫున పట్లోళ్ల దీపనర్సింహులు చైర్‌పర్సన్ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీచేశారు. 36 వార్డులున్న తాండూరులో మహేందర్‌రెడ్డి వర్గీయులు ఎక్కువమంది కౌన్సిలర్లుగా గెలుపొందారు. దీంతో చైర్‌పర్సన్ కుర్చీ కోసం పోటీ నెలకొంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు పలువురు నాయకులు కల్పించుకుని, చైర్‌పర్సన్ పదవీకాలాన్ని ఇద్దరూ చెరి సగం పంచుకోవాలని సూచించారు. మొదటిసారి స్వప్నకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించారు. దీంతో దీపకు వైస్ చైర్‌పర్సన్ కుర్చీ ఇచ్చి బుజ్జగించారు. అనంతరం జరిగిన రాజకీయ పరిణామాలు, కోర్టు కేసుల నేపథ్యంలో పదవీ కాలమంతా స్వప్ననే కొనసాగారు. ఈ నేపథ్యంలో కౌన్సిల్ సమావేశాలు నిర్వహించిన ప్రతీసారి గొడవలే జరిగాయి.





**రాష్ట్ర కమిటీ ఎన్నిక తర్వాతే..**

గత అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తర్వాత స్వప్న కాంగ్రెస్‌లో చేరారు. అయితే పదవీ కాలం ముగిసిన తర్వాత ఆమె పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వచ్చారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నుంచి ఆమెకు ఆహ్వానం ఆగిపోయింది. ఈ విషయమై తన సన్నిహితుల వద్ద పలుమార్లు ఆవేదన వ్యక్తంచేశారు. ఈక్రమంలోనే బీజేపీలో చేరేందుకు సిద్ధమవుతున్నారు. ఇటీవల పలు కార్యక్రమాల్లోనూ పాల్గొన్నారు. ఇదిలా ఉండగా బీజేపీ రాష్ట్ర కమిటీ నియామకం తర్వాతే కాషాయ తీర్థం పుచ్చుకుంటారని తెలుస్తోంది.

## ఆక్వా ఎగుమతులు, మ్యాంగో పల్ప్‌పై జీఎస్టీ తగ్గించండి

-మొదటిపేజీ తరువాయి

నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసే రూ.300 కోట్లలో టొబాకో బోర్డు రూ.150 కోట్లు భరించేలా చూడాలంటూ కేంద్ర మంత్రికి సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. పొగాకు ఉత్పత్తి, మార్కెటింగ్ వంటి అంశాలను టొబాకో బోర్డు ద్వారా నియంత్రించేలా చట్ట సవరణ చేయాలని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌ను ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు కోరారు. ఆయిల్ పామ్ దిగుమతి సుంకాన్ని 10 శాతానికి తగ్గించడంపై పునరాలోచన చేయాలని పీయూష్ గోయల్‌ను చంద్రబాబు కోరారు. దిగుమతి సుంకం తగ్గించడం వల్ల రాష్ట్రంలోని పామాయిల్ రైతులకు సరైన ధర రావడం లేదని.. తీవ్రంగా నష్టపోతారని కేంద్ర మంత్రికి సీఎం చంద్రబాబు వివరించారు. దిగుమతి సుంకం తగ్గింపు నిర్ణయం.. కేంద్రం నిర్దేశించిన నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ లక్ష్యాలకూ ఇబ్బందికరంగా ఉంటుందనే విషయాన్ని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. ఆక్వా ఎగుమతులపై అమెరికా విధించిన సుంకాల విషయంలో ఆ దేశంతో చర్చలు జరపాలని సీఎం చంద్రబాబు సూచించారు. సీఫుడ్‌పై అమెరికా విధించిన 27 శాతం సుంకం ఏపీలోని 8 లక్షల మంది ఆక్వా రైతులపై ప్రభావితం చూపుతోందని సీఎం చంద్రబాబు సోదాహరణగా వివరించారు. ఏపీ ఆక్వా రైతులపై ఈ భారాన్ని తగ్గించేలా చొరవ తీసుకోవాలని కేంద్రమంత్రికి విన్నవించారు. మ్యాంగో పల్ప్‌పై జీఎస్టీని 12 నుంచి 5 శాతానికి తగ్గించాలని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌ని సీఎం చంద్రబాబు కోరారు. ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లినట్టు పీయూష్ గోయల్‌కు సీఎం చంద్రబాబు గుర్తు చేశారు.

## తల్లికి వందనం సూపర్ సక్సెస్..

**అమరావతి:** తల్లికి వందనం సూపర్ సక్సెస్ అవ్వటంతో తల్లుల కళ్లలో ఆనందం చూసి జగన్ రెడ్డి కడుపు మంట మూడింతలు పెరిగిందని మంత్రి నారా లోకేశ్ ధ్వజమెత్తారు. మరోసారి తన విష పత్రికలో ఫేక్ ప్రచారానికి తెరలేపారని మండిపడ్డారు. ఆరుగురు కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్న తల్లులు, అనాథ శరణాలయాల్లో ఉంటున్న పిల్లలకు ఇంకా డబ్బులు జమ చేయలేదని వెల్లడించారు. గ్రామ సచివాలయం, వార్డు సచివాలయం సిబ్బంది ఫీల్డ్ వెరిఫికేషన్ చేసిన తరువాత మాత్రమే వారికి నిధులు విడుదల అవుతాయన్నారు. దొంగ లెక్కలు, డబ్బులు కొట్టేయడం జగన్ రెడ్డి బ్రాండ్ అని దుయ్యబట్టారు. వైకాపా పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలే అందరూ చేస్తారనుకుంటే ఎలా అని ప్రశ్నించారు. మాది ప్రజా ప్రభుత్వం తప్పు చెయ్యం.. చెయ్యనివ్వమని స్పష్టం చేశారు. జగన్ రెడ్డికి కడుపు మంటగా ఉన్నట్టుంది.. రెండు ఈనో ప్యాకెట్లు పంపిస్తాను వాడండి.. కాస్త తగ్గుతుందని ఎద్దేవా చేశారు.

## ప్రభుత్వ బడుల్లో అత్యాధునిక సాంకేతిక బోధన..

-మొదటిపేజీ తరువాయి

ఆకర్షితులై రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు వివిధ సంస్థలు ముందుకొస్తున్నాయని ప్రభుత్వం తెలిపింది. నందన్ నీలేకని నేతృత్వంలో ఏక్ స్టెప్ ఫౌండేషన్ కృత్రిమ మేధ ఆధారిత ప్లాట్‌ఫామ్‌తో 540 పాఠశాలల్లో పనిచేస్తుంది. ఇకపై 33 జిల్లాల పరిధిలో 5వేలకు పైగా ప్రాథమిక పాఠశాలలకు విస్తరించనుంది. మూడో తరగతి నుంచి ఐదో తరగతి వరకు తెలుగు, ఇంగ్లీష్ భాషలతో పాటు మ్యాథ్స్ బేసిక్స్‌ను ఈ సంస్థ అందిస్తుంది.

## తెలంగాణ నీటి హక్కులను కాలరాయడమే

-మొదటిపేజీ తరువాయి

చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన 200 టీఎంసీల గోదావరి నీటిని బనకచర్ల వరకు తరలించేందుకు మూడు దశల్లో ప్రాజెక్ట్ డిజైన్, కేంద్రానికి పీఎఫ్ఆర్ సమర్పించడం.. తెలంగాణ నీటి హక్కులను కాలరాయడమేనని ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు ఆ లేఖలో స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్ట్‌ను కేంద్రం ఆమోదించే లోపే.. తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు రావాల్సి ఉండగా.. ఏపీ ఏకపక్షంగా ముందుకు వెళ్లుతుండడం అన్యాయమన్నారు. అయితే రెండు రోజుల క్రితం ఇదే అంశంపై కేంద్ర జలశక్తి మంత్రికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లేఖ రాయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్ట్‌ను ఆ లేఖలో వ్యతిరేకించడం పట్ల మంత్రి ఉత్తమ్‌ను హరీశ్ రావు పొగడ్తలతో ముంచెత్తారు. ఏపీ తీసుకుంటున్న చర్యలు.. 2014 రాష్ట్ర పునర్విభజన చట్టంతోపాటు నది జలాల బోర్డుల నియమాలను ఉల్లంఘిస్తుందని.. దీనిపై వెంటనే ఎపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసేందుకు కేంద్రాన్ని కోరాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి హరీశ్ రావు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని తగు చర్యలు తీసుకోవాలని.. అలాగే రాష్ట్ర నీటి హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ మీకు తోడుగా నిలుస్తుందని ఆ లేఖలో హరీశ్ రావు స్పష్టం చేశారు.

మరోవైపు బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఏపీ నిర్మిస్తుండం.. ఈ అంశంపై తెలంగాణ ప్రభుత్వం మౌనంగా ఉండడంతో శనివారం హరీశ్‌రావు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఇంకోవైపు చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రాజెక్టల నిర్మాణం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. ఆ క్రమంలో వాటి గురించి ఆయన స్వయంగా కేంద్రం వద్దకు వెళ్లి చర్చిస్తున్నారు. కానీ తెలంగాణలో ఆ పరిస్థితి లేదు. రాష్ట్రంలో ప్రాజెక్టల నిర్మాణాలకు అనుమతి కూడా తెచ్చుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో బనకచర్ల వల్ల గోదావరి జలాల్లో తెలంగాణ వాటా కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ క్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆయన లేఖ రాశారు.

## కోరుట్లలో విషాదం.. విద్యుత్ షాక్‌తో ఇద్దరు మృతి.. ఆరుగురికి గాయాలు

**జగిత్యాల:** కోరుట్లలో విషాదం చోటు చేసుకుంది. వినాయక విగ్రహాలు తరలిస్తుండగా ఇద్దరు యువకులు మృతి చెందారు. మరో ఆరుగురికి తీవ్రగాయాలయ్యాయి. బాధితుల్ని అత్యవసర చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ దుర్ఘటనలో మృతులు బంటిసాయి,వినోద్‌లుగా గుర్తించారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. బాలాజీ కళా ఆర్ట్స్ విగ్రహాల తయారి యజమాని అల్వాల వినోద్, బంటి సాయి అనే ఇద్దరు యువకులు కోరుట్ల పట్టణం శివారులోని వినాయక విగ్రహాల తయారు చేస్తున్నారు. అయితే, ఆదివారం షెడ్డులో ఉంచిన విగ్రహాలు తడిగా ఉండటంతో ఎండలో ఆరబెట్టేందుకు పక్కనే ఉన్న మరో షెడ్డుకు తరలించే ప్రయత్నం చేశారు. ఈ ప్రయత్నంలో కొండ్రికర్ల నుండి వచ్చే 133/11 కేవీ విద్యుత్ వైర్లకు 13అడుగుల వినాయక విగ్రహం తగిలింది. దీంతో ఆరు నుంచి తొమ్మిదిమందికి విద్యుత్ షాక్ తగిలింది. విద్యుత్ షాక్‌తో విలవిల్లాడుతూ ఒక్కసారిగా కుప్పకూలారు. ప్రమాదంతో అప్రమత్తమైన స్థానికులు కర్రల సాయంతో కరెంట్ షాక్ ప్రమాదాన్ని నిలువరించారు. అత్యవసర చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. బాధితుల్లో ఇద్దరు మృతి చెందారు. మిగిలిన బాధితులకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

## దాడికి పాల్పడ్డ తండ్రి, కొడుకును అరెస్టు చేయాలని గ్రామస్థుల రాస్తారోకో

**దండేపల్లి :** మంచిర్యాల జిల్లా మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ మల్టిపర్పస్ వర్కర్ ప్రభాకర్‌పై దాడి చేసిన వ్యక్తులను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామస్థులు రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. గ్రామానికి చెందిన తండ్రి, కుమారుడు భారతారపు లింగయ్య, కుమారస్వామి భూమి విషయమై మహిళతో గొడవపడ్డారు. ఆమె జీపీ మల్టిపర్పస్ వర్కర్ ప్రభాకర్‌కు విషయాన్ని వివరించడంతో అతడు అక్కడికి చేరుకున్నాడు. దివ్యాంగుడైన ప్రభాకర్‌ను తండ్రి, కొడుకులు చితకబాదడడంతో అతడికి తీవ్ర గాయాలు కావడంతో అతడిని ఆసుపత్రిలో చేర్పించారు. దాడికి పాల్పడ్డ ఇద్దరిపై చర్యలు తీసుకోవాలని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ఎస్సై పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ గ్రామస్థులు రాస్తారోకో చేశారు. ఎస్సై తహసీనోద్దీన్ రాస్తారోకో ప్రాంతానికి చేరుకుని గ్రామస్థులను శాంతిం చేశారు. నిందితులపై చర్యలు తీసుకుంటామని సీఐ రమణమూర్తి హామీ ఇవ్వడంతో గ్రామస్థులు ఆందోళన విరమించారు.

## ప్రతి సోమవారం విద్యుత్తు ప్రజావాణి

# రాష్ట్రాన్ని ఏడాదిలో భ్రష్టు పట్టించిన చంద్రబాబు!

## - రెడ్ బుక్ రాజ్యాంగం పేరుతో కూటమి నేతలు చేసిన అన్ని ఇన్ని కావు..!







**అంకుశం న్యూస్ పెనుకొండ జూన్ 15 :**రాష్ట్ర చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఏడాది వ్యవధిలో అన్ని వర్గాల ప్రజలకి చంద్రబాబు వెన్నుపోటు పొడిచి రాష్ట్రాన్ని ఎలా అధోగతి పాలు చేశారని మాజీ మంత్రి సత్యసాయి జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షురాలు ఉషాశ్రీ అన్నారు రాష్ట్రం ఏ విధంగా నష్టపోయింది మనకు జరిగిన నష్టాన్నివివరిస్తూ శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గంలోని వైయస్సార్ సర్కిల్ నందు వైసీపీ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి ఉషాశ్రీ చరణ్ , మరియు హిందూపురం పార్లమెంట్ ఇన్చార్జి రమేష్ రెడ్డి మడకశిర నియోజకవర్గ సమన్వయకర్త ఈరలకప్ప చేతుల మీదుగా "ఐదు కోట్ల మంది రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు" బుక్ ఆవిష్కరణ చేశారు..ఈ కూటమి ప్రభుత్వం సంవత్సరం వ్యవధి లోనే పరిపాలనపై "జగన్ అంటే నమ్మకం" (బాబు అంటే మోసం) అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు, ఈ బుక్ డిజిటల్ కాపీ కోసం ఈ క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసుకోవాలని ప్రతి ఒక్కరికి వివరించిన ఉషాశ్రీచరణ్ ..ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో వజ్రభాస్కర్ రెడ్డి ,మడకశిర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. అనుబంధ కమిటీల నాయకులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## 'జగన్ అంటే నమ్మకం

# చంద్రబాబు అంటే మోసం' పుస్తకావిష్కరణ





- అనంత వెంకటరామిరెడ్డి

**అంకుశం న్యూస్ అనంతపురం, జూన్ 15:** అనంతపురంలోని వైఎస్ఆర్సీపీ జిల్లా కార్యాలయంలో కూటమి ప్రభుత్వ ఏడాది పాలన వైఫల్యాలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచురించిన 'జగన్ అంటే నమ్మకం- చంద్రబాబు అంటే మోసం' పుస్తకాన్ని ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆవిష్కరించిన వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ... కూటమి ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా చంద్రబాబు చేస్తున్న మోసాలు, అరాచకాలను వివరిస్తూ పుస్తకాన్ని ఆవిష్కరించాం. వైఎస్ జగన్ సీఎంగా ఉన్నప్పుడు మేనిఫెస్టోను పక్కాగా అమలు చేశాం. మధ్యవర్తులు, అవినీతికి ఆస్కారం ఇవ్వకుండా ఐదేళ్లలో ఏకంగా రూ.2.81 లక్షల కోట్లు లబ్ధి చేకూర్చాం. అని అన్నారు. చంద్రబాబు గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఎలాగైతే ప్రజలను మోసం చేశారో.. ఇప్పుడు కూడా మోసం చేస్తూనే ఉన్నారు. అని వెంకటరామిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.. అనంతపురం జిల్లా కేంద్రంలో అయితే ఏకంగా మద్యం షాపుల్లోకి, బార్లలోకి వెళ్లి దౌర్జన్యం చేస్తున్నారు. ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా మద్యాన్ని విక్రయిస్తున్నారు. లిఅనంతపురం కార్పొరేషన్ పరిధిలో చిరువ్యాపారులు తోపుడుబండ్లు పెట్టుకుంటే వైఎస్ జగన్మోహన్రెడ్డి హయాంలో రూ.10 రుసుం వసూలు చేసే చోట ఇప్పుడు రూ.20 వసూలు చేస్తున్నారు. గతంలో రూ.20 రుసుం తీసుకునేచోట ఇప్పుడు రూ.40 వసూలు చేస్తూ పేదలను పిప్పిచేస్తున్నారు. మార్కెట్ యార్డులోనూ ఇదే పరిస్థితి. పోనీ మార్కెట్ యార్డుకు, మునిసిపల్ కార్పొరేషన్కు ఆదాయం వచ్చిందా అంటే అదీ లేదు. గత ప్రభుత్వంతో పోల్చుకుంటే కేవలం రూ. 5 లక్షలు మాత్రమే అదనంగా కార్పొరేషన్కు కడుతున్నారు. అక్రమంగా వసూలు చేస్తున్న ఆదాయం అంతా ఎక్కడకు వెళ్తోంది?లినిత్యం ప్రతిపక్షంగా ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉంటామని ప్రజలకి ఎక్కడ నష్టం జరిగినా వెంటనే స్పందిస్తామని ప్రజలందరూ ఈ అవినీతి ప్రభుత్వంపై తిరగబడాలని అనంత వెంకట్రామిరెడ్డి పిలుపునిచ్చారు

## రాత్రివేళ... జిల్లాలో పోలీసుల పటిష్ట భద్రతా చర్యలు

జిల్లా ఎస్పీ పి.జగదీష్

గస్తీలు, చెకింగులు ముమ్మరం






**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం జూన్ 15:** అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో రాత్రివేళ పోలీసులు గట్టి పటిష్ట భద్రతా చర్యలు తీసుకుంటున్నారని అన్ని ప్రాంతాల్లో పోలీసులు గస్తీ తిరగాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ తెలిపారునేరాల నియంత్రణ, అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పోలీస్ విధులు నిర్వహిస్తున్నారని జిల్లా ఎస్పీ అన్నారు రాత్రి వేళ పోలీసులు జిల్లా వ్యాప్తంగా పటిష్ఠ గస్తీ విధులు నిర్వహించారు. జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ల పరిధిల్లోని భద్రత కోసం నైట్ రౌండ్స్ అధికారులు నిరంతరం బీట్ పాయింట్లను తనిఖీ చేస్తూ దేవాలయాలు/ప్రార్థన మందిరాలు, ఏటీఎం కేంద్రాలు, బ్యాంకులు మరియు ఇతర ముఖ్య వ్యాపార సముదాయాల వద్ద సిబ్బందిని అప్రమత్తంగా విధుల్లో నిమగ్నం చేశారు. నేరాల నియంత్రణ మరియు అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ప్రత్యేక శ్రద్ధ చూపుతూ భద్రతా చర్యలు చేపట్టారు. అదేవిధంగా... అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలను తనిఖీలు చేపట్టడం... ఓపెన్ డ్రింకింగ్ ల కట్టడిపై దృష్టి సారించడం, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. వాహన రికార్డుల పరిశీలన, ప్రయాణీకుల వివరాల సేకరణ మరియు అనుమానిత వ్యక్తుల వేలిముద్రలు తీసుకునే కార్యక్రమాల ద్వారా దొంగతనాలు, అక్రమ రవాణా, మరియు ఇతర నేరాలను నియంత్రించడానికి కఠిన చర్యలు తీసుకున్నామని జిల్లా ఎస్పీ పి జగదీష్ తెలిపారు.

## అరవ జయపాల్ కు

# తెలుగుతేజం జాతీయ అవార్డు



**అంకుశం న్యూస్ తిరుపతి జూన్ 15 :**ప్రముఖ కవి, సీనియర్ పాత్రికేయులు, ప్రజా కళావేదిక చైర్మన్ అరవ జయపాల్ కు "తెలుగు తేజం" జాతీయ అవార్డు లభించింది. భారతీయ తెలుగు రచయితల సమాఖ్య, ఎంవి కేశవరెడ్డి స్మారక ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం చిత్తూరులో ఘనంగా సత్కరించారు. శ్రీ నాగయ్య కళాక్షేత్రంలో తెలుగు తేజాలకు కళాభిషేకం, కళాకారుల సమ్మేళనం, జాతీయస్థాయి ద్వి శతాధిక కళాకారుల మహోత్సవం వైభవంగా సాగింది. భారతీయ తెలుగు రచయితల సమాఖ్య జాతీయ అధ్యక్షులు డాక్టర్ సి. నారాయణస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సినీ నటుడు, నటకిరీటి డాక్టర్ గద్దె రాజేంద్రప్రసాద్, ప్రముఖ సినీ గేయ రచయిత జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ సుద్దాల అశోక్ తేజ, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మనవడు డాక్టర్ జి. సుబ్రమణ్యం, రచయితల సమాఖ్య వ్యవస్థాపకులు డాక్టర్ మర్రిపూడి దేవేంద్రరావు, ఆహ్వాన సంఘం అధ్యక్షులు, 'సంఘమిత్ర' ఎం.వి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మారిషస్ లోని తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో ఈ కార్యక్రమం నమోదయిందని నిర్వాహకులు తెలిపారు. విద్య, సాహిత్యం, కళలు, జర్నలిజం, సమాజసేవా రంగాల్లో అరవ జయపాల్ బహుముఖ సేవలందిస్తున్నారని వక్తలు ప్రశంసించారు. ప్రజా కళావేదిక చైర్మన్ గా, శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, రాయలసీమ అధ్యక్షులుగా, తిరుపతి జిల్లా అధ్యక్షులుగా విశేష సేవలందిస్తున్నారని కొనియాడారు. తిరుపతి మహతి ఆడిటోరియంలో 48 గంటల పాటు శ్రీశ్రీ కళావేదిక నిర్వహించిన ప్రపంచ రికార్డు కార్యక్రమంలో జయపాల్ కీలకపాత్ర పోషించారని గుర్తుచేశారు. తెలుగు భాష, సాహిత్యం, కళలను పాఠశాల స్థాయి నుంచి ప్రోత్సహించేందుకు ప్రజా కళావేదిక ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని వివరించారు. జయపాల్ కు జాతీయ అవార్డు రావడం పట్ల ఏపీ సాహిత్య అకాడమీ పూర్వ సభ్యులు, ప్రముఖ రచయిత విఆర్ రాసాని, శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర అధ్యక్షులు గుత్తా హరిసర్వోత్తమ నాయుడు తదితరులు హర్షం వ్యక్తం చేశారు. తన సేవలను గుర్తించి 'తెలుగుతేజం' జాతీయ అవార్డుతో సత్కరించడం పట్ల జయపాల్ ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా ప్రారంభమైన శ్రీ వెంగమాంబ బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న పచ్చావ, దారపనేని, బైరెడ్డి




**కనిగిరి జూన్ 15 అంకుశం న్యూస్:** నెల్లూరు జిల్లాలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం ఆరాధ్య దైవమైన శ్రీశ్రీశ్రీ వెంగమాంబ బ్రహ్మోత్సవాలు ఆదివారం ఘనంగా శ్రీ వెంగమాంబ దేవస్థానం గౌరవ అధ్యక్షులు, పచ్చావ కరుణాకర్, శ్రీమతి సరిత దంపతులు దేవస్థానం వేద పండితులు భద్రయ్య సారధ్యంలో హోమం నిర్వహించి ప్రారంభించారు. ఈ హోమంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి పాల్గొని అమ్మవారి ఆశీర్వచనాలు అందుకున్నారు. అమ్మవారి బ్రహ్మోత్సవాలను నాలుగు రోజులు దేవస్థానం నిర్వహకులు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఈ బ్రహ్మోత్సవాలకు తెలుగు రాష్ట్రాల ప్రజలే కాకుండా ప్రపంచ నలుమూలల నుండి దాదాపుగా 5 లక్షల మంది ప్రతి సంవత్సరం వచ్చి అమ్మవారికి మొక్కుబడులు తీర్చుకుంటూ ఉంటారు. ఈనెల 17న రథోత్సవం, 18 కల్యాణోత్సవం, పసుపు కుంకుమ మహోత్సవం, అమ్మవారి బ్రహ్మోత్సవాలలో ప్రత్యేకంగా, విశిష్టంగా ఏర్పాటు చేశారు. ఈ బ్రహ్మోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో దారపనేని చిన్న చెన్నయ్య, దార పనేని రాజేంద్రప్రసాద్, తిరి వీధి కేశవులు, పత్తిపాటి నాగయ్య తదితరులు శ్రీ వెంగమాంబ ప్రారంభోత్సవ బ్రహ్మోత్సవాలలో పాల్గొన్నారు.

## మాగంటితో మా కుటుంబానికి ఎంతో అనుబంధం ఉంది

మాగంటి కుటుంబానికి ఎమ్మెల్యే పరిటాల సునీత పరామర్శ

హైదరాబాద్ లోని మాగంటి ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యే సునీత





**అంకుశం న్యూస్ అనంతపురం జూన్ 15:** సినీ నిర్మాత, హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ శాసభసభ్యుడు మాగంటి గోపినాథ్ మృతి చాలా బాధాకరమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. గత వారంలో అనారోగ్యానికి గురై మరణించిన నేపథ్యంలో హైదరాబాద్ లోని ఆయన నివాసానికి ఎమ్మెల్యే సునీత వెళ్లారు. అయన చిత్రపటానికి ఘనంగా నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. తొలిసారి తెలుగుదేశం పార్టీ నుంచే ఆయన ఎమ్మెల్యేగా గెలిచారని ఈ సందర్భంగా సునీత అన్నారు. సినీ నిర్మాతగా ఆయన పేరు గడించారని.. స్వతహాగా ఎంతో మంచి వ్యక్తిగా, అందరితో సన్నిహితంగా ఉండేవారని గుర్తు చేసుకున్నారు. ప్రత్యేకించి మా కుటుంబంతో మాగంటికి ఎంతో అనుబంధం ఉందన్నారు. తమ కుటుంబంలో జరిగిన శుభాకార్యాలకు హాజరయ్యారని సునీత అన్నారు. ఎప్పుడు కనిపించినా ఎంతో ఆప్యాయంగా పలుకరించే వారన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఎమ్మెల్యే సునీత ఆకాంక్షించారు...

## రాష్ట్రస్థాయి యోగా పోటీలలో గెలిచి జిల్లాకు ఖ్యాతి తీసుకురావాల

- డిఆర్ఓ ఏ.మాలోల







**అంకుశం న్యూస్ అనంతపురం, జూన్ 15 :** యోగాంధ్ర రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా విద్యార్థులు బహుమతులు గెలవాలని డిఆర్ఓ ఏ.మాలోల పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆదేశాల మేరకు ఆదివారం అనంతపురం కలెక్టరేట్ వద్ద నుంచి యోగాంధ్ర రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు కోసం జిల్లా నుంచి విద్యార్థినీవిద్యార్థులతో కూడిన అధికారుల టీం బస్సు ద్వారా విజయవాడ బయలుదేరి వెళ్లగా, బస్సును డిఆర్ఓ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. విజయవాడలోని గుట్టుపల్లి వద్దనున్న డాన్ బాస్పస్ స్కూల్ ను మనకు వెన్యూ ఇవ్వడం జరగగా, జిల్లా నుంచి 28 మందితో కూడిన జిల్లా స్థాయి విన్నర్స్ అయిన జూనియర్, యంగర్, సీనియర్ స్థాయి విద్యార్థులు, అధికారుల టీం బయలుదేరి వెళ్లారు. ఈనెల 16, 17, 18 తేదీలలో మూడు రోజులపాటు రాష్ట్రస్థాయి యోగాంధ్ర కాంపిటీషన్లను నిర్వహిస్తుండగా, జిల్లా నుంచి జూనియర్, యంగర్, సీనియర్ స్థాయి మూడు గ్రూపుల నుంచి 28 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫారెస్ట్ సెటిల్ మెంట్ ఆఫీసర్ రామక్రిష్ణా రెడ్డి, జిల్లా ఆయుష్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డా.భాస్కర్ రావు, తహసిల్దార్ హరికుమార్, పి.నారాయణస్వామి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆనంద్, వజ్రకరూరు మండలం చిన్నహోతూరు టీచర్ వెంకట్, ఆయుష్ శాఖ యోగా గురువులు కృష్ణవేణి, గురు రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

# రోజు యోగాని సాధన చేయాలి





- : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,
- : శ్రీ చింతల వెంకటరమణ స్వామి ఆలయం వద్ద నిర్వహించిన యోగాంధ్రలో పాల్గొని యోగాసనాలు వేసిన జిల్లా కలెక్టర్..

**అంకుశం న్యూస్ అనంతపురం, జూన్ 15 :** అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గంలోనితాడిపత్రి పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ చింతల వెంకటరమణ స్వామి ఆలయం వద్ద ఆదివారం ఉదయం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తదితరులు పాల్గొనగా, వారిచేత యోగా గురువులు యోగాసనాలు వేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తాడిపత్రి పట్టణంలోని శ్రీ చింతల వెంకటరమణ స్వామి ఆలయంలో దాదాపు 500 మంది ప్రజలు, రోటరీ క్లబ్ సభ్యులు, విద్యార్థులు, ఆయా శాఖల అధికారులు, తదితరులతో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఆలయం వద్ద చక్కటి వాతావరణంలో యోగా చేయడం జరిగిందని, తర్వాత శ్రీ చింతల వెంకటరమణ స్వామి వారిని దర్శించుకోవడం, ఆలయ ఇతిహాసం గురించి తెలుసుకోవడం చాలా ఆహ్లాదకరంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ రోజు యోగాని సాధన చేయాలని, ఆరోగ్యాన్ని వారు బాగు పెట్టుకోవాలని కోరుకుంటున్నామన్నారు. అనంతరం అందరి చేత యోగ ప్రతిజ్ఞ చేయించారు. తదనంతరం జిల్లా కలెక్టర్ శ్రీ చింతల వెంకటరమణ స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కి స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలను పూజారులు అందజేశారు.

– ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఆర్డీఓ కేశవనాయుడు, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ గురుస్వామిశెట్టి, వివేకానంద యోగ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, ఆర్ట్స్ కాలేజ్ వివేకానంద యోగా సెంటర్ యోగ గురువు వై.ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్, ప్రజలు, రోటరీ క్లబ్ సభ్యులు, విద్యార్థులు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తల్లికి వందనం, మంత్రి లోకేష్ కు గురించి మాట్లాడేది

వైసీపీ విమర్శలపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



**అంకుశం న్యూస్ అనంతపురం జూన్ 15:** కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుంటే.. దాన్ని జీర్ణించుకోలేక వైసీపీ నాయకులు ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లికి వందనం విషయంలో మంత్రి నారా లోకేష్ పై చేస్తున్న విమర్శలను మీద ఆయన తీవ్రంగా స్పందించారు. తల్లికి వందనం పథకానికి సంబంధించి గత ప్రభుత్వం ఏ నిబంధనలైతే అమలు చేసిందో, అవే నిబంధనలను తాము కూడా పాటిస్తున్నామన్నారు. 'తల్లికి వందనం' పథకం కింద 67.27 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.8,745 కోట్లను జమ చేసిందన్నారు. మీ ప్రభుత్వ హయాంలో ఇంట్లో ఎంత మంది పిల్లలున్నా.. అందరికీ తల్లికి వందనం ఇస్తామని చెప్పి.. మోసం చేసిన సంగతి ప్రజలు మర్చిపోలేదన్నారు. అప్పట్లో చాలా మందికి కోతలు విధించి.. ఏదో అందరికీ ఇస్తున్నట్టు గొప్పలు చెప్పుకున్నారన్నారు. ఈ పథకంపై కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించే నైతిక హక్కు మీకు లేదన్నారు. గతంలో పాఠశాల నిర్వహణ, అభివృద్ధి కోసం ప్రతి విద్యార్థి నుంచి 2వేలు రూపాయలు తీసుకున్నారని.. అసలు ఆ డబ్బు ఏమైందో కూడా సమాధానం చెప్పాలన్నారు. తాము ముందే చెప్పినట్టుగా ఆ 2వేలు దేనికి ఖర్చు చేస్తున్నామనేది మంత్రి లోకేష్ చాలా స్పష్టంగా చెప్పారన్నారు. అయితే దాన్ని ఆయన్ని ఖాతాలోకి వేసుకుంటున్నారని ఏ విధంగా ఆరోపణలు చేస్తారన్నారు. అసలు దీనికి మీ వద్ద ఏమైనా ఆధారాలు ఉన్నాయా అని నిలదీశారు. 24గంటల్లో దీనికి సమాధానం చెప్పమంటే వైసీపీ నాయకులంతా పారిపోయారన్నారు. కచ్చితంగా దీనిపై న్యాయపరంగా ముందుకెళ్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా మీ తప్పు ఒప్పుకుని క్షమాపణ చెప్పాలని వైసీపీ నాయకులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.

# మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి సుభాష్




చేయూత సేవలు అందరికి ఆదర్శం కావాలి

మానవత్వమే అసలైన సమాజ హితం

**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూన్ 15:** తల సేమియా బాధితుల కోసం రక్తదానం , నిరుపేదలకు, గర్భిణీ స్త్రీలకు 5 సంవత్సరాలుగా అన్నదానం, వినూత్న సేవలు అందిస్తున్న చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు సదా సరస్మరణీయమని, ప్రతి ఒక్కరికి ఆదర్శమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఆదివారం స్థానిక బలుసు కళ్యాణమండపంలో చేయూత సంస్థ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మంత్రి సుభాష్ ప్రారంభించారు. రక్తదాతలను ప్రోత్సహిస్తూ వారికి సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. రక్తదానం చేసిన వారికి లక్ష రూపాయలు ఇన్సూరెన్స్ కల్పించడం పట్ల చేయూత టీమ్ ను ప్రశంసించారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి సుభాష్ మాట్లాడుతూ అన్ని దానాల్లో రక్తదానం మిన్న అని, మానవత్వానికి సరికొత్త నిర్వచనం రక్తదానం అన్నారు. రక్తదానం చేయడం ద్వారా నిండు ప్రాణాలను కాపాడవచ్చు అన్నారు. తల సేమియా బాధితుల కోసం ఇప్పటివరకు 35 వేల యూనిట్ల రక్తాన్ని సేకరించడం పట్ల చేయూత వ్యవస్థాపకులు మొండి రవికుమార్ ను మంత్రి సుభాష్ ప్రత్యేకంగా అభినందించారు. సమాజానికి చేయూత అందిస్తున్న సేవలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. రక్తదానం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు.ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయులు యువకులతో కలిసి డా. రవికుమార్ చేయూత సంస్థ ను 2017 సం.లో ఏర్పాటు చేసి అనేక సేవా కార్యక్రమాలతో నిరుపేద ప్రజలకు సేవలు అందిస్తున్నారన్నారు. కాకినాడ, పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద గర్భిణీ స్త్రీలకు, రోగుల సహాయకులకు చేయూత సంస్థ ద్వారా గత 5 సం.రాలుగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. తల్లిదండ్రులు కోల్పోయిన వారు, ఆర్థిక స్తోమత లేని 60 మంది చిన్నారులకు ఉచిత విద్యా, వసతి, భోజన సదుపాయాలు కల్పిస్తూ వారికి ఉద్యోగం వచ్చేవరకు బాధ్యత తీసుకోవడం ఒక గొప్ప విషయం అన్నారు. 19 మంది దివ్యాంగులకు షాపులు ఏర్పాటు, 58 ట్రై సైకిల్ లు, 22 వీల్ చైర్లు, 40 మందికి వినికిడి యంత్రాలు ఇవ్వడం శుభ పరిణామం అన్నారు. 48 మందికి వైద్య ఖర్చులు భరించి ఆపరేషన్ లు చేయించి 6 గురు చిన్నారులకు గుండె ఆపరేషన్ లు బోన్ మ్యారో ఆపరేషన్ లు చేయించడం జరిగిందని, సేవా కార్యక్రమాలకు సంబంధించి సుమారు రూ.10 కోట్ల రూపాయలు ఇప్పటివరకు ఖర్చు చేయడం సాధారణ విషయం కాదన్నారు. చేయూత సంస్థ వ్యవస్థాపకులు మొండి రవికుమార్ మాట్లాడుతూ ఆత్మసంతృప్తి కోసమే ఈ సేవా కార్యక్రమాలు టీం సభ్యుల సహకారంతో చేపడుతున్నామన్నారు. అవయవదానం ద్వారా సుమారు 8 మందికి పున: జన్మని ఇవ్వడం జరిగిందని, ఎచ్ ఐవిబాధిత చిన్నారులకు ప్రతి నెల 150 మందికి పౌష్టిక ఆహార కిట్స్ పంపిణీ చేస్తున్నామన్నారు. వినికిడి లోపంతో మాటలు కోల్పోతున్న చిన్నారులకు భవితకు చేయూత కార్యక్రమం ద్వారా 22 మండలలో స్పీచ్ థెరపీ మిషన్లు అందించి మాటలు రప్పించే కార్యక్రమం చేయడం జరుగుతుందన్నారు. ఈనెల 17 మంత్రి సుభాష్ జన్మదినాన్ని పురస్కరించుకొని, తల్లిదండ్రులు కోల్పోయిన 20 మంది చిన్నారులను మంత్రి సుభాష్ సమక్షంలో దత్తత తీసుకుని వారికి ఉద్యోగం వచ్చే వరకు పూర్తి బాధ్యతను చేయూత సంస్థ తీసుకుంటామని ప్రకటించారు. అలాగే 40 మంది ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు ఆత్మీయ స్పర్శ కార్యక్రమం ద్వారా న్యూట్రీషన్ కిట్స్ పంపిణీ మంత్రి సుభాష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుత్తుల వీరబ్రహ్మం బ్రహ్మ మాస్టారు, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, మేడిశెట్టి శేషారావు,శ్రీనివాస్, చొల్లంగి శ్రీధర్, వికాస రమణ, రోటరీ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ కామరాజు, కార్యదర్శి మాచారెడ్డి, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# కపిలేశ్వరపురంలో కథాకళి మూవీ చిత్రీకరణలో పాల్గొన్న ఎమ్మెల్యే వేగుళ్ళ

కెమెరా స్విచ్ ఆన్ చేసిన ఎమ్మెల్యే వేగుళ్ళ...




**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూన్ 15:** మన్యత ప్రొడక్షన్ బేనర్ లో కలిదిండి రవికిరణ్ ప్రొడ్యూసర్ గా ప్రసన్న కుమార్ నాని డైరెక్ట్ చేస్తున్న కథాకళి మూవీ చిత్రీకరణను ఆదివారం కపిలేశ్వరపురం మండలం, కపిలేశ్వరపురం గ్రామంలో మొదలుపెట్టారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని కెమెరా స్విచ్ ఆన్ చేసి మూవీ చిత్రీకరణను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ ఈ మూవీ ఘన విజయం సాధించి, ఈ మూవీలో పాత్రదారులు అందరికీ మంచి పేరు తెచ్చిపెట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు బలవరెడ్డి సత్తిబాబు, సర్పంచ్ సాక శ్రీనివాస్, గ్రామపార్టీ అధ్యక్షులు సత్యనారాయణ, మాజీ ఎంపిపి నెక్కంటి రాంజి, గుండు తాతరాజు, శెట్టి రవి, తదితర్లు పాల్గొన్నారు.


# ఏడుకొండలస్వామి ఏడు శనివారాల వ్రతములు.. ధర్మకర్త.. చెన్నం శెట్టి జగదీష్ ప్రసాద్.



**అంకుశం న్యూస్ ధర్మవరం జూన్ 15:** పట్టణములోని శ్రీనివాస నగర్లో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జూలై 12వ తేదీ నుండి సెప్టెంబర్ ఆరవ తేదీ వరకు ప్రతి శనివారము ఏడుకొండల స్వామివారి పూజా కార్యక్రమాన్ని, ఏడు శనివారాల వ్రతములను నిర్వహిస్తున్నట్లు ధర్మకర్త చెన్నం శెట్టి జగదీష్ ప్రసాద్, అర్చకులు రాజేష్ ఆచార్యులు, జింకా రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి శనివారం స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తామని వ్రతము చేయు మహిళలు దేవాలయంలోని అర్చకులను సంప్రదించాలని తెలిపారు. పది సంవత్సరాల నుండి ఈ వ్రతములను నిర్వహిస్తున్నామని తెలిపారు. పూజా సమయము ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉంటుందని తెలిపారు. ఇలాంటి వ్రతములు చేయడం వలన వివాహం కాని వారికి వివాహము, సంతానం లేని వారికి సంతానము, కుటుంబములోని కష్టాలు కూడా తొలుగుతాయని వారు తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9440355720కు గాని 9985245013 కు గాని సంప్రదించాలని తెలిపారు.

# తల్లికి వందనం" పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

- : సచివాలయాల్లో 1 నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులు ఫిర్యాదులను అందజేయవచ్చు
- : అన్ని ఫిర్యాదులను పారదర్శకంగా మరియు సమయానుకూలంగా పరిష్కరించేలా చర్యలు
- : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



**అనంతపురం, జూన్ 14 :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా "తల్లికి వందనం" పథకాన్ని అమలు చేస్తోందని, ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు.

– ప్రతి తల్లి/సంరక్షకునికి ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి పిల్లలు 1వ తరగతి నుండి 12వ తరగతి వరకు వారి విద్యాభ్యాసాన్ని నిరాటంకంగా కొనసాగించేందుకు ప్రోత్సహించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమన్నారు.

– ఈ నేపథ్యంలో "తల్లికి వందనం" పథకం అమలుకు సంబంధించిన సమగ్ర మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ఇందుకు అనుసంధానంగా, గ్రామ/వార్డు సచివాలయాల శాఖ (%+ూబొ%) ఒక పటిష్టమైన ఆన్లైన్ ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను డాష్బోర్డ్లతో సహా పొందుపరచడం జరిగిందన్నారు. ఈ ఆన్లైన్ సేవల ద్వారా ఏవైనా అందిన అభ్యంతరాలను పారదర్శకంగా మరియు నిర్దేశిత సమయ పరిమితుల్లో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

– ప్రతి కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుతున్నా అందరికీ ఈ పథకం వర్తింపచేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

– రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన తల్లికి వందనం పథకం కింద ఇప్పటివరకు అర్హులుగా నిర్ధారింపబడిన లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 13 వేల రూపాయలు చొప్పున మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇందులో ఇప్పటికే తల్లులు/విద్యార్థులు ఖాతాలకు నిర్దేశిత మొత్తం జమ అవుతున్నవన్నారు. 1వ తరగతిలో చేరినటువంటి వారు మరియు గత సంవత్సరం 10వ తరగతి చదివిన వారికి వచ్చే వారంలో అర్హులుగా గుర్తింపబడినటువంటి వారికి ఇంకనూ లబ్ధి మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

– "తల్లికి వందనం" పథకం కింద అనర్హులుగా ప్రకటింపబడినవారి అభ్యంతరాలు/ ఫిర్యాదులను స్వీకరించడానికి సచివాలయంలో ప్రత్యేక సేవలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

– జూలై 5వ తేదీన అర్హత కలిగిన లబ్ధిదారులకు ఆర్థిక సహాయం పంపిణీ చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు విద్యార్థులు ఈనెల 20వ తేదీ వరకు సచివాలయాలలో అభ్యంతరాలు /ఫిర్యాదులను అందజేయాలని సూచించారు.

– విద్యార్థుల అభ్యంతరాలు/ ఫిర్యాదులను పరిశీలించి అర్హత కలిగిన విద్యార్థులకు తల్లికి వందనం పథకం కింద లబ్ధి చేకూర్చేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామన్నారు.

# తల్లికి వందనం పథకం ఒక చారిత్రత్మకం..

సత్యసాయి జిల్లా తెలుగుయువత ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుమలేశ్.



**అంకుశం న్యూస్ ధర్మవరం జూన్ 15:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఎల్లిజిబుల్ ఉన్న ప్రతి విద్యార్థికి తల్లికివందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది ఉంటే అంత మంది విద్యార్థులకు రూ.15 వేల రూపాయలు విద్యార్థి తల్లి అకౌంట్లో డబ్బులు జమ చేస్తామని చెప్పిన విధంగా డబ్బులు జమచేయడం ఒక చారిత్రత్మకం అని తెలుగుయువత జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుమలేశ్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న విద్యార్థుల తల్లితండ్రుల కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు విద్యా శాఖ మంత్రి నారా లోకేషకు పాలాభిషేకం తో హర్షం వ్యక్తం చేయడం జరుగుతున్నదని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇంట్లో ఎంతమంది ఉంటే అందరికీ తల్లికి వందనం ఇవ్వడం ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులు తరపున కూటమి ప్రభుత్వానికి తెలుగుయువత సత్యసాయి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గా తాను ప్రత్యేక కృతజ్ఞత తెలుపుతూ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# తల్లికి వందనం పథకం బిడ్డలకు వరం!

**అంకుశం న్యూస్ ధర్మవరం జూన్ 15:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానం ప్రకారం ఉన్న ప్రతి విద్యార్థికి తల్లికివందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది ఉంటే అంత మంది విద్యార్థులకు రూ.15 వేల రూపాయలు విద్యార్థి తల్లి అకౌంట్లో డబ్బులు జమ చేస్తామని చెప్పిన విధంగా డబ్బులు జమచేయడం ఒక తెలుగు బిడ్డలకు అందరికీ ఒక వరం అని టీడీపీ హిందూపురం నియోజకవర్గం పార్లమెంట్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కనావత్ హేమలత భాయి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న విద్యార్థుల తల్లితండ్రుల కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు విద్యా శాఖ మంత్రి నారా లోకేషకు పాలాభిషేకం తో హర్షం వ్యక్తం చేయడం జరుగుతున్నదని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇంట్లో ఎంతమంది ఉంటే అందరికీ తల్లికి వందనం ఇవ్వడం ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులు తరపున కూటమి ప్రభుత్వానికి ఆమె తన ప్రత్యేక కృతజ్ఞత తెలుపుతూ సంతోషాన్ని వ్యక్తం చేశారు.